ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 25.05.2024 సమయం : 1810 గంటలు

ముఖ్యాంశాలు

1.వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల ప్రచారం ఈ సాయంత్రం ముగిసింది. పోలింగ్ సోమవారం జరుగుతుంది.

2. రాష్ట్రంలో హరిత ఇంధన విధానాలను అవలంభించటంలో ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి అన్నారు.

3. రాష్టంలో ధాన్యం, సన్నబియ్యం సేకరణలో అవకతవకలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జ్యుడిషియల్ విచారణకు ఆదేశించాలని బీజేపీ శాసనసభా పక్షనేత మహేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు.

4.దేశ వ్యాప్తంగా లోక్ సభ 6వ దశలో ఎన్నికలు జరిగిన 58 స్థానాల్లో పోలింగ్ ఈ సాయంత్రం ముగిసింది.

MLC

-వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల ప్రచారం ఈ సాయంత్రం ముగిసింది. పోలింగ్ సోమవారం జరుగుతుంది. మొత్తం 4 లక్షల 63 వేల 839 పట్టభద్రులు ఈ ఎన్నికల్లో ఓటువేయనున్నారు. వీరిలో 2 లక్షల 88వేల పురుష ఓటర్లు కాగా..ఒక లక్షా 75 వేల మహిళా ఓటర్లు ఉన్నారు. మూడు ఉమ్మడి జిల్లాలు , 12 ప్రస్తుత జిల్లాల్లో 605 పోలింగ్ కేంద్రాలను ఎన్నికల సంఘం ఏర్పాటు చేసింది. మొత్తం 52 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు.

కాగా...ప్రధానంగా కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ మధ్య పోటీ జరుగుతుంది. కాంగ్రెస్ పార్టీ తీన్మార్ మల్లన్నగా పిలువబడే నవీన్ కుమార్ ను బరిలో దించగా.. బీజేపీ నుండి జి.ప్రేమేందర్ రెడ్డి, బీఆర్ఎస్ నుంచి ఎ.రాకేష్ రెడ్డి పోటీలో ఉన్నారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి శాసనసభ ఎన్నికల్లో గెలిచి శాసనమండలి స్థానానికి రాజీనామా చేయగా..పోటీ అనివార్యమైంది. కాగా..కౌంటింగ్ జూన్ 5న జరుగుతుంది. పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు పోలీసులు విస్తృతమైన ఏర్పాట్లు చేశారు. అర్హులైన ఓటర్లకు ప్రత్యేక క్యాజువల్ లీవ్ మంజూరు చేయాలని ఎన్నికల సంఘం సంబంధిత వర్గాలను కోరింది.

--DESK,MSL

ఎమ్మెల్సీ సూర్యపేట

-శాసన మండలి పట్టభద్రుల ఉప ఎన్నిక సమర్థవంతంగా నిర్వహించేందుకు సామాగ్రి సంసిద్ధంగా ఉంచినట్లు జిల్లా ఎన్నికల అధికారి , కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు. కలెక్టరేట్ లో పోలింగ్ డిస్ట్రిబ్యూషన్, రిషప్షన్ కేంద్రాన్ని పరిశీలించిన సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..ఎన్నికల సిబ్బంది రేపటికి పోలింగ్ కేంద్రాలకు చేరుకుంటారని చెప్పారు.

--పీటీసీ, Suryapet

GREEN ENERGY

-రాష్ట్రంలో హరిత ఇంధన విధానాలను అవలంభించటంలో ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి అన్నారు.2070 నాటికి సమీకృత విధానాల ద్వారా ఇంధన రంగంలో నెట్ జీరో

లక్ష్యాన్ని చేరుకోవాలని ఆంకాంక్షించారు. ప్రెస్ క్లబ్, మరి కొన్ని సంస్థల ఆధ్వర్యంలో హైదరాబాద్ లో హరిత ఇంధనం అంశంపై జరిగిన కార్యగోష్టిలో మంత్రి మాట్లాడారు. భూ వాతావరణాన్ని పరిరక్షించటంలో అందరూ కలసి కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వం అన్ని రకాల పునర్ ఉత్పాధన ఇంధన వినియోగాన్ని ప్రోత్సహించనున్నట్లు స్పష్టం చేశారు. పలువురు విద్యుత్ రంగ నిపుణులు, సీనియర్ విలేకరులు ఈ కార్యగోష్టిలో పాల్గొన్నారు. వాతావరణ మార్పుకు సంబంధించి విధానాలపై సమగ్ర చర్చ జరగాలని వారు ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. అనంతరం హైదరాబాద్ పశ్చిమ ప్రాంత ప్రాపర్టీ ఎక్స్ పో-2024ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... హైదరాబాద్ ను అంతర్జాతీయ పెట్టుబడుల కేంద్రంగా మార్చేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ రంగానికి మద్ధతు ఇస్తుందని పేర్కొన్నారు.

--MSL,PN

BJP

-ధాన్యం, సన్నబియ్యం సేకరణలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ..ఈఅంశంపై సీబీఐ విచారణ జరపాలని కేంద్రానికి ఒక లేఖ రాయనున్నట్లు బీజేపీ శాసనసభ పక్షనేత ఎ. మహేశ్వర్ రెడ్డి చెప్పారు. హైదరాబాద్ లో ఈ రోజు విలేఖర్ల సమావేశంలో మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ..సీబీఐ విచారణ కోరుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ, హోంమంత్రి అమిత్ షాకు లేఖలు రాస్తామని తెలిపారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి

ఉత్తమ్ కుమార్ రెడ్డి చేసిన అవకతవకలపై తనవద్ద ఆధారాలున్నాయని ఆయన అన్నారు. ఇదే అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జ్యుడిషియల్ విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు. పౌర సరఫరాల శాఖకు చెందిన సీనియర్ అధికారులు, మిల్లర్లు, కాంట్రాక్టర్లతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సిండికేట్ అయి..చట్టవ్యతిరేకంగా సేకరించిన ధాన్యంపై వచ్చిన లాభాల పంపిణీలపై ఇటీవల ఒక ప్రైవేటు హోటల్లో చర్చలు జరిపారని  మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు.

-SHANKER

THUMMALA

-రైతుభరోసా, పంటల బీమా పథకాల అమలుకు సంబంధించిన విధివిధానాలపై రాష్ట్రస్థాయి రైతుసంఘ నాయకులతో చర్చిస్తామని రాష్ట వ్యవసాయశాఖ మంత్రి తుమ్మలనాగేశ్వర్ రావు చెప్పారు. రాష్ట ప్రభుత్వ ప్రాయోజిత రెండు కీలక కార్యక్రమాలు అమలుకంటే ముందుగా సంబంధిత రైతు ప్రతినిధులతో చర్చలు జరుపుతామనీ మంత్రి తెలిపారు. ఆలిండియా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి తో పాటు వివిధ రైతు సంఘ నాయకులతో చర్చలుంటాయని తెలిపారు. కార్యక్రమాల ద్వారా రైతులకు మరింత సాయం అందించే విధంగా క్యాబినెట్ నిర్ణయం తీసుకుంటుందన్నారు. జిల్లాస్థాయి రైతు నాయకులతో ఇప్పటికే చర్చలు ముగిశాయని అన్నారు.

--DESK

స్కూల్స్

-తెలంగాణ 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్ ని రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. జూన్ 12న పాఠశాలలు పున: ప్రారంభమై, వచ్చే ఏడాది ఏప్రిల్ 23 వరకు కొనసాగుతాయి. అక్టోబర్ 2 నుంచి అక్టోబర్ 14 వరకు దసరా సెలవుంటాయి. మొత్తం 229 రోజుల విద్యాపనిదినాలుగా కొనసాగిన అనంతరం 2025,ఏప్రిల్ 24 నుంచి జూన్ 12 వరకు వేసవి సెలవులుంటాయి. మార్చిలో పదో తరగతి పరీక్షలు జరుగుతాయి.

--పీఎన్

PARK

-తెలంగాణ, ఆంధ్ర ఉప ప్రాంతాలకు సంబంధించి సికింద్రాబాద్ కంటోన్మెంట్ లో ఏర్పాటు చేసిన పరమవీర్ చక్ర పార్కును పరమవీర్ చక్ర అవార్డు గ్రహిత సుబేధార్ మేజర్ సంజయ్ కుమార్ ఈ రోజు ప్రారంభించారు. 1971, కార్గిల్ యుద్ధాలలో పాల్గొన్న యుద్ధవీరులు ఉభయ రాష్ట్రాలకు చెందిన అధికారులు, సైనికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

--PN

WEATHER

-రాష్ట్రంలో రాగల 24 గంటల్లో కరీంనగర్, పెద్దపల్లి, జైశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట, మహబూబాబాద్, హనమకొండ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షంతో పాటు వడగళ్లు పడే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలియజేసింది.రాగల 48 గంటల్లో రాష్ట్రంలో పలుచోట్ల తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. రాబోయే 5 రోజులు రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీల సెల్సియస్ అధికంగా గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతాయని హెచ్చరించింది.

--PN

హీట్ వేవ్

-తెలంగాణ వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఈ రోజు గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. నిర్మల్ జిల్లా కుబీర్ మండలంలో రికార్డు స్థాయిల్లో గరిష్టంగా 45.6 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. అదే జిల్లాకు చెందిన ముజిగి గ్రామంలో 45.2 డిగ్రీలు నమోదు కాగా..ఉత్తర తెలంగాణలో చాలా చోట్ల 44 డిగ్రీల కంటే అధికంగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇదిలావుండగా..తెలంగాణ నుంచి విదర్భ వరకు ఉపరితల ఆవర్తనం ఆవరించింది.

--ఎం.ఎస్..ఎల్

**POLLING:**

-లోక్ సభ ఎన్నికల ఆరవ దశ పోలింగ్ ఈ సాయంత్రం చెదురుమదురు ఘటనలు మినహా ప్రశాంతంగా ముగిసింది. ఆరు రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాల్లో మొత్తం 58 పార్లమెంట్ స్థానాలకు ఈ దశలో పోలింగ్ జరిగింది. ఈ ఉదయం 7

గంటలకు పోలింగ్ ప్రారంభమైంది. ఈ సాయంత్రం 5 గంటల వరకు 58 శాతం కంటే ఎక్కువగా పోలింగ్ నమోదైంది. ఈ దశలో మొత్తం 889 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. కాగా, ఈ దశలో బీజేపీ నుంచి ప్రముఖ నేతలు ధర్మేంద్ర ప్రధాన్, మేనకా గాంధీ, మనోహర్ లాల్ ఖట్టర్, సంబిత్ పాత్ర, బన్సూరి స్వరాజ్, మనోజ్ తివారీ పోటీలో ఉండగా, కాంగ్రెస్ నుంచి దీపేందర్ సింగ్ హుడా, కుమారి సెల్జా, రాజ్ బబ్బర్, కన్హయ్య కుమార్, సమాజ్ వాదీ పార్టీ నుంచి ధర్మేంద్ర యాదవ్, పీడీపీ అధినేత్రి మెహబూబా ముఫ్తీ బరిలో ఉన్నారు. ఒడిస్సాలో అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా మూడవ దశలో 42 స్థానాలకు కూడా  పోలింగ్ జరిగింది.

--NSD

ధరణి-వనపర్తి

-ధరణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి,త్వరితగతిన పరిష్కరించాలని వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు.  వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.... ఆర్డీఓ కార్యాలయాన్ని సందర్శించి ధరణి దరఖాస్తుల పురోగతిని ఆన్లైన్ లో పరిశీలించారు.

--పీటీసీ, వనపర్తి

నకిలీ విత్తనాలు - అసిఫాబాద్

-అసిఫాబాద్ జిల్లాలో నకిలీ విత్తనాలు పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని నకిలీ విత్తనాలను అరికట్టేందుకు ప్రత్యేక టాస్క్ ఫోర్సులు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ

సురేష్ కుమార్ తెలిపారు. జిల్లాలోని కాగజ నగర్ వినయ్ గార్డెన్ లో డీలర్లకు నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొన్నారు. విత్తనాలు కొనుగోలు చేసిన తర్వాత వాటి ఖాళీ సంచులను నిల్వ ఉంచాలని ఒకవేళ పంట నష్టపోతే పరిహారం పొందడానికి అవకాశం ఉంటుందన్నారు.

--పీటీసీ, అసిఫాబాద్

**HEADLINES:**

1. The campaigning for Warangal-Khammam-Nalgonda graduate MLC constituency by election ended this evening. Polling will be held on Monday.
2. State Irrigation Minister Uttam Kumar Reddy assures the State government will support all green energy policies.
3. BJP Legislature Party Leader A Maheshwar Reddy demands Chief Minister Revanth Reddy to order judicial enquiry into the alleged large-scale irregularities in procurement of paddy and Custom Milled Rice (CMR),
4. Voting in 58 Parliamentary Constituencies for the sixth and penultimate phase of Lok Sabha elections ended this evening.

**GREEN ENERGY:** State Irrigation Minister Uttam Kumar Reddy today assured that the State government will support all green energy policies. He laid emphasis on comprehensive efforts should be made to achieve the net zero target of 2070 in energy field. Speaking at the Workshop on the Green Energy organised by the Hyderabad Press Club and other Green organisations in Hyderabad this afternoon, the Minister assured that the Government will encourage use of renewable energy sources. Several experts of power sector stressed on the need for striking a balance between various energy resources to maintain global bio-diversity and protect the Earth from the effects of climate change. At another function the Minister announced the State government's objective to transform Hyderabad into a premier global investment destination. Speaking at the inauguration of the West Hyderabad